ప్రపంచ వాలీబాల్ పోటీ ఫైనల్సులో రష్యావిజయాలు

రయోడిజనీరోలో జరిగిన ప్రపంచ వాలీబాల్ పురుషుల పోటీ ఫైనల్సులోనూ, మహిళల పోటీ ఫైనల్సులోనూ సోవియట్ యూనియన్ జట్టులే నెగ్గడం అపూర్వం. సోవియట్ యూనియన్ జట్టులు అయిదు దేశాల జట్టులతో ఆడి అయిదింటిలోనూ గెల్చాయి.

ఈ పోటీల్లో రష్యన్లు గా జెకోస్లొవేకియాను, మూడవ స్థానం రుమేనియాను సంపాదించాయి.

వాలీబాల్ పోటీల్లో ఉస్మానియా ఓటమి

భారత అంతర్విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీల ఫైనల్సులో గత సంవత్సరం విజేతలైన ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టు ఆగ్రా జట్టుతో ఓడిపోయింది.

ఉస్మానియా విద్యార్థులు జట్టు దక్షిణ మండలంలో ఫైనల్సులో కొద్ది రోజులక్రితం నెగ్గింది. ఈసారికూడ తన పూర్వస్థానాన్ని ఉస్మానియా జట్టు నిలబెట్టుకుంటుందని ఆశించిన వారికి ఈవార్త ఆశ్చర్యంగానే వుంది.

రోవర్సు కప్పు ఫుట్‌బాల్

బొంబాయిలో జరుగుతూన్న రోవర్సు కప్పు ఫుట్‌బాల్ పోటీల్లో, కలకత్తాకు చెందిన ఈస్టు బెంగాల్ క్లబ్బు జట్టు మద్రాసు రెజిమెంటల్ సెంటరు జట్టును అతికష్టమ్మీద ఒక గోలు తేడాతో చివరకు ఓడి నిష్క్రమించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఢిల్లీ క్లాత్ మిల్స్ ఫుట్‌బాల్ టోర్నమెంటు విజేతలు ఈస్టు బెంగాల్ క్లబ్బు జట్టు.

ఈ ఆటను చూడదానికి ఇరవైవేల మంది ప్రేక్షకులు వచ్చారు. ఈ రెండు జట్టుల ఆట ఆదివారం ఉదయం కలకత్తాలో, గెల్చు ఓటుల నిర్ణయం అవుతుంది. ఇప్పటికంతా ఉద్రిక్తతతో

ఇంటర్ సీడ్డు టోర్నమెంటు రన్నర్సు అయిన భారత జట్టు

ఎలిక్ట్రికల్ రిసెర్చి (పోర్టుమెంటు) బెంగళూరు జట్టులో ఓడిపోవడం ఆశ్చర్యకరం. ఆదివారం భారత జాతీయ జట్టు ఆటచూస్తే ఈ జట్టే ఇంటర్ ఎ సీడ్డు టోర్నమెంటులో పాల్గొన్న బెంగాల్ క్లబ్బు జట్టు నోడించి, ఫైనల్సుకు వచ్చిన జట్టా అన్నంత నిర్మాణాన్ని కల్గించింది. జాతీయ జట్టు ఆటఅధ్వాన్నంగా ఉంది.

సెంట్రల్ పోలీసు లైన్సు హైదరాబాద్ జట్టు ఫోనిక్సుమిల్సు జట్టును రెండు గోలు తేడాతో ఓడించింది. ఈ ఆటకూడా ఏమీ బాగుండలేదు. కొత్తగా నేర్చుకోనేవారి ఆటలా ఉంది.

ఆంధ్రప్రదేశ్ పోలీసు ఎథలెట్టుల ప్రతిభ

ఇటలీలో ఉత్తరప్రదేశ్‌లో అఖిల భారత పోలీసు (డ్యూటీపోలీసు) క్రీడల పోటీలు జరిగాయి. అందులో ఆంధ్రప్రదేశ్ పోలీసులకు, అందరికన్నా ఎక్కువ పతకాలు లభించాయి. ఈజట్టు క్రీడాకారులకు 7 బంగారం, 3 రజత, 3 కంచు పతకాలూ లభించాయి. మన యువ క్రీడాకారులకు అభినందనలు.

భారతదేశంలో పాక్ క్రికెట్టు జట్టు

భారతదేశంలో రెండు నెలలపాటు పర్యటన కార్యక్రమంతో పాకిస్తాన్ జట్టు భారతదేశం వచ్చింది. పాకిస్తాన్ జట్టుకు నాయకుడు ఫజాలుమహమ్మద్. భారతదేశ జట్టూ, పాకిస్తాన్ జట్టూ అయిదు టెస్టు పోటీలు జరుగుతాయి. అవిగాక, పాకిస్తాన్ జట్టు వివిధ ప్రాంతాల్లో భారత జట్టుతో ఆడుతుంది. శుక్రవారంనుండి పాకిస్తాన్ భారత విశ్వవిద్యాలయ జట్టులకు పోటీ ప్రారంభమైంది. ఆతరువాత బొంబాయిలో మొదటి టెస్టు పోటీ జరుగుతుంది. మొదటి రెండు టెస్టు పోటీలకు భారతజట్టుకు నాయకుడు వారి కంట్రాక్టరు. ఇతడు మహజట్టులో తొలి బాట్సుమన్. భారతజట్టులో ఎన్నికచేస్తే మొదటిసారిగా టెస్టుపోటీల్లోనూ ఆడ్డానికి ఆడక్‌లో చదువుతూ, ప్రస్తుతం భారతదేశంలో ఉన్న హైదరాబాద్ విద్యార్థి అబ్బాస్ అలీబేగ్ సెలక్షన్ కమిటీకి తెలియజేశారు.

ఆంధ్రవాసికి కీర్తితెస్తూన్న క్రికెట్టు ఆటగాడు విజయనగరం అబ్బాస్ అలీబేగ్ ఒకటి రెండు సంవత్సరం భారతజట్టు ఇంగ్లాండులో పర్యటించినప్పుడు మహజట్టులో ఆడక, మొదటి టెస్టు పోటీలో ఆడవలసినంతగా చేశాడు. నిజానికి భారత

ఆంధ్ర క్రికెట్టు సంఘం అనైక్యత

ఆంధ్రలో క్రికెట్టు శైశవ దశలో ఉంది. ఇప్పుడిప్పుడే గల్లుకు ఆటగాళ్ళు అభివృద్ధిపథానికి ప్రయత్నంచేస్తూన్న తరుణం. ఇప్పటికి ఆంధ్ర జట్టు చెప్పుకోతగింది, సాధించింది మీరా లేదు అయినా, ఆంధ్ర క్రికెట్టు వ్యవహారాలను నిర్వహిస్తున్నామని చెప్పుకొనే పెద్దలు పదవులకోసం, పెత్తనం కోసం కీచులాడుకుంటడం అత్యంత శోచనీయం 'ఆలూ లేదు, చూలూ లేదు, కొడుకుపేరు పోతులింగం' అన్నట్టుంది మనవారి తీరు. రంజీ ట్రాఫీ పోటీల్లో, జట్టును ఎన్నికచేసే అధికారం ఎవరిదన్న దానిపై తగవులు—ఇద్దరుమూడేర్లకు ఒకానొక జట్టును ఎన్నికచేసినట్లూ మరొక మూడేళ్ళ మరొక జట్టును ఎన్నికచేసినట్లూ, ఉభయ జట్టుల్లోనూ ఇద్దరు పంచుకుటగాండ్రు ఉన్నట్లూ వార్త. రెండుజట్టుల ప్రయాణ మర్యాదలను నిర్వహిస్తున్నారా ఈనిర్వాహకులు ఘనకార్యం!.... కల్గురూపుపుట్టారనైనా ఇట్లాటి తగవులాటలు ఇట్టిపెట్టుమని ఆట అభివృద్ధికై కృషిచేస్తే, అందరూ ఆనందిస్తారుగా! ఏమంటారు? క్రీడాశాఖలూ అభిలాషులే విమర్శలపై ఎక్కువ శ్రద్ధ వహించి ఇటువంటి శోచనీయ పైశాచికలను మాన్పించాలని కోరుతున్నాం.

ఇంకకూ ఆంధ్ర జట్టు ఎలరిమీద ఆడాలనుకున్నారు? హైదరాబాద్ జట్టుతో! ఇది ఎంతబాధాకరమైనపరిస్థితి! ఆంధ్రప్రదేశ్ అవతరించినా, కొద్ది క్రీడా సంస్థల్లో సమైక్యతరాకపోవడం శోచనీయం కాదా? ఇప్పటికైనా మించిపోయిందిలేదు — ఆంధ్రప్రదేశ్ అంటేటి అన్ని క్రీడా రంగాల్లోనూ ఒకే సంస్థ రూపొందాలి. అందుకు అందరూ పనిచేయడం అత్యవసరం.

కాశ్మీరు సమస్య

(కె. వి. తేజేశ్వరరావు)

పైనా అనుక్షణం ఒకరన్న మేనిపుంచడం చాలా ముఖ్యం. ప్రపంచ పరిస్థితి క్లిష్టమయిన కొద్దీ, నిరాయుధీకరణకూ, పలు విధాలనికి వ్యతిరేకంగా సాగిపోరాటం తీవ్రతరమవుతుంది. భారతదేశం ధైర్యస్థైర్యంతోనైన వైఖరి తీసుకున్నట్లయితే, తనకు స్థావరంగావున్న పాకిస్తాన్ ద్వారా భారతదేశంపై దెబ్బకొట్టేందుకు అమెరికా రెచ్చిపోతున్నది.

అప్పుడు అమెరికాపారి కాయుధం కాశ్మీరు సమస్య. వారి వాణి అయూబ్‌ఖాన్, ఆవిధంగా భారతదేశం ప్రశాంతంగా ఉండాలని అయూబ్ ద్వారా మనలను బెదరించి మనపై దుష్ప్రచారం చేస్తారు. ఎందువల్లనంటే, తమపక్షాన కేవలం భారతదేశం నిలబడదని అమెరికన్లకు తెలుసు

ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పింది సరైంది. పాకిస్తాన్ పట్ల స్నేహపూర్వక, మంచి యిరుగు పొరుగు వైఖరిని మనం ప్రదర్శించవలసిందే. మన రక్త మాంసాలను పంచుకున్న ప్రజలే పాకిస్తాన్ ప్రజలు; వారిపట్ల నిజమైన సౌభ్రాతృత్వ వైఖరిని మనం ప్రదర్శించాలన్నదీ నిజమే. కాని, పాకిస్తాన్‌లోనూ, పాకిస్తాన్‌నుండి ఉత్పన్నమవుతూన్న అమెరికా సామ్రాజ్యవాద కుట్రలనూ, దురాక్రమణ పథకాలనూ మనం విస్మరించాలని దీని అర్థం కాదు.

మద్రాసు నీటి కొరతను తీర్చడానికి కావేరీనదినీటిని తేలడానికయ్యే వ్యయం కోసం ప్రత్యేక పేటాయింపు నివ్వమని మద్రాసు ప్రభుత్వం కోరనున్నది.

కథానిక

మహత్వం

రచన. "రాంపిచెర్ల రమణ"

"ఏమిటోయ్ మహత్యం! మీ వూళ్ళో ఏదో పెద్ద తతంగమే జరుగుతోన్నట్టుంది! ఇంత మహత్వం జరుగుతున్నా ఓ కార్డుముక్క వ్రాయటానికి కూడా నీకు తీరుకుండి ఏడ్చింది గాదు పోనీ అకేమిటో యిప్పుడైనా చెప్పు" అంటూ గదిలోకి వచ్చాడు శంకరం.

పేపరు చదువుకొంటున్న సత్యం తలపైకెత్తి మిత్రుడివైపుకి చూచాడు "నాకూ నీలాగే మహత్వాలంటే నమ్మకము లేదు కాదురా శంకరం' కానీ ఒకరు చెప్పగా విన్నదిగాదు, ప్రత్యక్షంగా కళ్ళతో చూచిన సంగతి ఎలా నమ్మకుండా వుండగలను చెప్పు"

"పోనీ అకేమిటో నాకు చెప్పవురా" అంటూ శంకరం కుర్చీలో కూచున్నాడు

సత్యం ప్రారంభించాడు

"ఆయమూ సాలైపుంటుంది ఊళ్లోకి గ్రొత్తగా ఓ బిచ్చగాడు వచ్చాడు మూగవాడు గావడంచేత సైగలతోనే అడుక్కు తినేవాడు. జాడినిన యక్షభేషజులను, సత్వరిత్రనను గమనించి లోభులు గూడా ఆ మూగ వాణ్ణి ఆదరించేవారు.

ఒకనాడేంగి దంటే మా వూరికి కాణుగు ఫర్లాంగుల దూరంలో "పులిగుండ్లు" అనే పేరుతో స్థానిక చరిత్రకలిగిన ఓ ప్రశస్తం వుంది. అచ్చట పాడు బడిపోయిన ఓ దేవాలయం కూడా వుంది ఆ దేవాలయమునకు కెళ్ళాడు మా వూరిలో తిరుగుతున్న మూగవాడు

ఆ దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహం బూజుపట్టి వుండేది మెన్నమొన్నటి వరకు అటువంటి పాడుబడిన దేవాలయంలో మూగవాడు జేవున కాళ్ళపైబడి వుండడం రోజూ అక్కడ 'నక్కముట్టి' ఆడే గొల్లపిల్లలు విచిత్రంగా చూడబాగారు ఆ గొల్లపిల్లలు ఆదినం ఆట మానుకొని ఇళ్ళకెళ్ళక మరునటిదినం చూచారు యథాప్రకారంగానే యథాస్థానంలో మూగవాడు విగ్రహం ఎదుట సాగిలపడివున్నాడు ఈవార్త వాడవాడా, పల్లెల్లో ప్రాకిపోయింది మూడవ దినం కూడా మూగవాడు వెలుపలికి రానందున చుట్టు ప్రక్కల జనం లోపలకెళ్ళి మూగవాణ్ణి పలుకరించి చూచారు ఊహూఁ, లాభం లేకపోయింది. మనిషి నలాగే వైపెత్తి కూర్చోపెట్టారు. నడుచుటమాత్రం కర్తంకారి ఎండిపోయి వున్నది మనకతలో వున్నాడు మూగవాడు. చల్లనీళ్ళు ముఖంపై చిలకరించి నోటిలోకి కొంచెం పోశారు కొంతసేపటికి మనకత నుంచి లేచుకొని "స్వామి, స్వామి" అని పలుకుల పలకడొచ్చాడు చూపరులు మహిమ్మమైన ప్రజలేనుకుని ఆశ్చర్యపోయారు "మూగ ఏమిటి? మాట్లాడం ఏమిటి?" అంటూ ఒకరితో ఒకరు గుసగుసలాడారు. అర్థ మీలికి నేత్రాలతో ఆ మూగ కొంచెం సత్తి సత్తిగా "తండ్రులారా! కల్లులారా! సామికరుణా కటాక్షంవలన నాకు నోరు వచ్చింది. ఈ సామిసేవలోనే నా జీవికం గడిపేస్తాను సామికటాక్షం అందరికీ వుండాలని సామిని వేడుకొంటున్నాను" అంటూ స్వామికి సాష్టాంగపడ్డాడు.

ఈ వింతచూస్తున్న ప్రజలు యాంత్రికంగా స్వామికి సాష్టాంగపడి ఎవరి మొక్కులు వారు మొక్కుకున్నారు. కరకగటతో ఈ మహత్వం వార్త చుట్టుప్రక్కల అల్లుకపోయింది చేలకు చేల జనం చేవున దిదర్శనానికి రాసాగారు. ఓ గ్రుడ్డివాడికి కళ్లు రాకటం, ఓ కుంటికి కాలు వాచుకావడం ఈలా స్వామి మహత్వంతో ఎందరెందరికో కీర్తు కాయలు గూడా నయమై పోతున్నాయి" అంటూ సత్యం పేపరు టేబుల్‌పై ఉంచాడు

శంకరం తల వంకిస్తూ ఆలోచనలలో పడ్డాడు ఆ రోజు సాయంత్రం మిత్రులిద్దరూ పులిగుండ్లకు బయలుదేరివెళ్ళారు. అచ్చటి భక్తులను, భక్తులను కొల్లగొట్టే వ్యాపారస్థులను చూచుకుంటూ దేవాలయ ప్రాంగణంలోకి అడుగుపెట్టారు. లోపలినుండి సాధింపులు, దెదరింపుల మాటలు వినవచ్చాయి. "రహస్యం బైటచెప్పేస్తానని" ఒకగొంతు "చెప్పిచూడు, బుర్ర రాళకీర్తనలుపాడిస్తా" నంటూ మరొక గొంతు, "అయితే నా వాటా నాకు సరిగా పెట్టు" అంటూ మరొకగొంతూ దెబరించుకొంటున్నాయి

మిత్రులిద్దరూ గర్భగుడిలోకి వెళ్ళగానే కిక్కురుమనకుండా మూగ మహంతు, భక్తుడు మౌనం వహించారు

శంకరం కాళ్ళను తలకడిక్కగా చూచాడు. మూగమహంతు ముఖమెందుకో వివిలపోతున్నది! దొంగలా ముఖం చాటుకేసుకొని బిత్తరి చూపులు చూడసాగాడు

ఇహ గ్రుడ్డి భక్తు ముఖంలో కత్తి వేటుకు నెత్తురుచుక్కలేదు. నోటిలో లేనులేక గుక్కిళ్ళు మింగుతున్నాడు

వాళ్ళు అలా ముఖాన్ని చాటు చేసుకొని విలవిల పోవడం చూచిన శంకరానికి వాళ్లపై జాలివేసింది సత్యానికి ఆశ్చర్యం వేసింది

క్షణం గుడినుండి బైటకు వచ్చి ఇంటి ముఖం పట్టారు స్నేహితులు

మార్గ మధ్యంలో శంకరం ఫకాలున నవ్వాడు "ఎదురుకా, అలా నిష్కారణంగా నవ్వుతున్నావు" అని విసుగుతో అడిగాడు సత్యం

"ఓరేయ్, సత్యం! నీవంటి చదివిన దద్దమ్మలు, అమాయక ప్రజలు వుండబట్టి లోకంలో ఇంకా ఇటువంటి మహత్వాలు జరుగుతున్నాయి ఎవరనుకొన్నావు వారు మా వూరి గజదొంగలు రా తండ్రి, గజదొంగలు! వారు చేయనిపేరు, ఆడని నాటకం లేదనుకో! దీర్ఘజులక్షణ కొరకు శివుడు అవతారాలు ఎత్తినట్టే మా గజదొంగలు మారువేషాలు వేసి ఈలాంటి అవతారాలు ఎత్తుతారు" అంటూ పకపకా నవ్వుతూ శంకరం

బ్రిటిష్ ఉపఖండ కలోలేబరు పార్టీ విజయం

ఏజీబిల్లు, నవంబరు 18

అమెరికా దేవాలా అలాగ మరణం కల్గ మహాన్నతభరితో భారీ అయిన స్థానానికి జగిన ఉపఎన్నికలో లేబరుపార్టీ పక్షమే విజయం సాధించారు. ఈ యన కూడా, దేవాలాగానే లేబరుపార్టీలోని జాతుపక్షానికి చెందినవారు. ఈ స్థానానికి నలుగురు పోటీ జేశారు. పార్లమెంటరీ లేబరుపార్టీ నాయకుడయిన హ్యూగెయిట్ స్కెల్ విధానాలను తీవ్రంగా విమర్శించే వారిలో ఫుట్ ఒకరు.

చుంగ్ చియా-కున్

చైనా జాతీయ జిమ్నాస్టిక్ పోటీల్లో ఛాంపియన్ షిప్పు సాధించిన వనిత

పిల్లల సీరియల్ నవల:

చినవాతివిజయం

వేణు కథనం

వ్వారాది చిన్న పల్లెటూరు. మా వాన్ని పేరు భీముడు అంటారు.

మా యిట్లో మా అమ్మా, నేనూ, మా చెల్లి ఉంటున్నాం. మా చెల్లి చాలాచిన్నది. పుట్టి రెండేళ్ళే అయింది.

మా నాన్న బస్తీలో పుడుతున్నాడు. అక్కడ ఉద్యోగం చేస్తూ ప్రతీనెలా మాకు డబ్బు పంపిస్తూ, ఉంటాడు. ఆ డబ్బుతో, మేము జీవిస్తున్నాం.

మా వూళ్లో ఓ వీధిబడి వుంది. ఆ వీధిబడిలో నేను అయిదో తరగతివరకు చదువుకున్నాను. తర్వాత్త యిట్లోనే చదువుకున్నాను.

మాయిల్లు చిన్నదే అయినా యిటీ మట్టూ చక్కని పూలమొక్కలు, కాస్త ఎసిన్న కూరగాయలు, పాడుబడా ఉన్నాయ్.

ఆ పెంట్కలన్నీ నేనూ, అమ్మా కలసి ఎంతో కష్టపడి కేశాం. రోజూ నీళ్ళుపోసి, గొప్పలుతవ్వి బోదెలు కూరగాయలు పండిస్తాం మేము.

అవన్నీ మా రామయ్య తాత బస్తీ

తీసుకుపోయి అమ్మేశాక వస్తాడు

రామయ్యతాత చాలా మంచివాడు ఇప్పుడు ఎంత మంచివాడో, యిది వరకు అంతచెడ్డవాడుట! రామయ్య తాతకి యిప్పుడేం డబ్బు లేదుకానీ, యిదివరకు చాలా డబ్బు ఉండేదట!

ఆ డబ్బు వున్నన్నాళ్లూ తాగీ, జూదం ఆడీ ఆ డబ్బు అంతా పాడు చేసుకున్నాడుట! ఆ డబ్బు అంతా పోయాక బుద్ధి గుంతుడయిపోయాడుట!

ఇప్పుడు రామయ్య తాతకు పూరి పాక తప్పిస్తే మరేం లేదు.

ఎప్పుడే నా తీరిగా వుంటే, రామయ్యతాతే యిదన్నీ చెబుతాడు రామయ్యతాత నోరు మూసుకొని మాట్లాడకుండా ఎప్పుడూ వుండేవాడు కాదు బలే బలే కబుర్లు చెప్పేవాడు. కబుర్లు ఏమిటీ, చాలా కథలుకూడా చెప్పు

ముఖ్యంగా రామయ్యతాతకు అమ్మ మీద, నామీద చాలా ప్రేమ.

రామయ్యతాత రోజూ ప్రొద్దుటే మా యింటికీ, వాళ్ళింటికీ, వీళ్ళింటికీ వెళ్ళి కూరగాయలూ, పూలూ అన్నీ ఓ గంపలో పోసుకుని అవన్నీ తీసుకుపోయి బస్తీలో అమ్మేశాక వచ్చేవాడు అమ్మేసి వచ్చిన దుక్కు తనకొంత లాభం తీసుకొని మిగిలిన డబ్బులు ఎవరికి వాళ్ళకు యిచ్చేసేవాడు.

మేము నాన్న పంపిన డబ్బుల్తోనూ, కూరగాయలు అమ్మగా వచ్చిన డబ్బుల్తోనూ అలాగే గడుపుతున్నాం

ఇలా వుండగా ఊళ్లో పెద్ద గల్లంతు జరుగుతుందేం?

హిందూ ముస్లింలు ఒకరొకరు కొట్టుకోడం, చంపుకోడం చేసుకుంటున్నారని తెలిసింది

ఈసంగతి బస్తీనుంచి రామయ్య తాతే మోసుకువచ్చాడు

మా వూళ్లోకూడా సాయిబులు చాలామంది ఉన్నారు కానీ, మేము ఎప్పుడూ కిట్టుకోనన్నాం లేదు

అసలు, హిందువుల్ని చంపేశారూ అంటే సాయిబులంటాడు. వాళ్ళు 'రజాకార్లు' అంటారుట!

ఈ రజాకార్లు హిందువుల్ని ఎక్కడా బ్రతకనివ్వరు లేదుట?

వాళ్ళు ఆడవాళ్ళే కానీ అండ మగవాళ్ళే కానీ అండి, కడుపుల్లో కానివ్వడ, హిందువులయితే ఎగిరి కత్తితో పొడిచి, కర్రలతో బాదీ చిత్రవధ చేసి చంపేయడం మొదలు పెట్టారుట!

పొద్దుటే కూరలగంప తీసుకొని బస్తీకెళ్ళే రామయ్య తాతకోసం వూళ్ళోళ్ళకాళ్ళకా, మధ్యాహ్నం నుంచీ కాసుకొన్నట్టు వచ్చేవాళ్ళు రామయ్య తాత బస్తీనుంచి రాగానే, అతని చుట్టూ జనంమూగి పోయే వారు

తాత గంప అక్కడ పడేసి, మర్రిచెట్టు కింద కూర్చొని రజాకార్ల కబుర్లుచెప్పడము మొదలుపెట్టేవాడు

ఆ రజాకార్లు మగవాళ్ళనీ, వయసు మళ్ళినవాళ్ళనీ వెంటనే కత్తులుపెట్టి పొడిచేసేవారుట!.. ఇంకొందరు, చెట్లకి తలకిందులా వేళ్ళాడదీసి, దిగువనుంచుటలు పెట్టేవారుట!

పసిపిల్లలని నేలకేసి కొట్టేసేవారుట! లేకపోతే గోడమీదపెట్టి బల్లాలు దిగేసేవారుట!

ఇవి ఆడవాళ్ళని అయితే, వారా హింసలూ పెట్టి, అందరహింసలను చేసేవారుట!

ఈ సంగతులన్నీ రామయ్య తాతే చెప్పేవాడు కుందు కొన్నిరోజులు యిలాగే చెప్పేడు కానీ, తర్వాత చేసుకొని తీసుకురావడం ప్రారంభించేడు.

ఆ పేర్లోన్నన్ని సంగతులూవుండేవి. ఈ సంగతులన్నీ విన్న వూళ్లోవాళ్ళంతా కూడా హడలిపోయారు!

అమ్మ నాన్నని పిలుచుకు బయటకి రమ్మని ఉత్తరం రాయమన్నది

నాకుకూడా చాలా భయంవేసింది

ఇప్పుడు ముంతాజ్ రావటమే మానేసింది అసలు, ఈ హిందువులు, ముస్లింలు ఎందుకొట్టుకుంటున్నారో నాకు అర్థంకాలేదు!

రామయ్య తాతని చాలా సార్లు అడిగితే — ఓసారి 'కలికాలం బాబూ!' అన్నాడు. మరోసారి 'తిరువుండలేక' అన్నాడు. రామయ్య తాత చెప్పే కబుర్లను బట్టి చూస్తే ఖుడిలాకో, గంటలో యీ 'రజాకార్లు' మా వూరు మీద కూడా పడతారనిపించింది నాన్నకి వుత్తరం రాసేశా, యింకా రాలేదు

* * *

ఊళ్ళో జనాలు భయపడినట్టుగానే, ఒకనాటి అర్ధరాత్రి .. రజాకార్లు గ్రామంలో ప్రవేశించారు.

మూడి పలెటూరు అనిపెట్టినకిడూ. చిర్మ చీకటి

వూళ్ళో అంతా చెప్పలేనంత భయంకరమైన గోల! ఆ గోల వినటంతోటే గుండెలదిరిపోయాయి!

కళ్ళు తెరతా చలికేసి వణికిపోయాడి!

ఇంతలో మా తలుపు భడాలున తోసుకొని రజాకార్లు మాయింట్లో ప్రవేశించారు.

ఎడో నాకీ, చాలా పొడవుగా వున్నాడు గుండు, మొలకు పెద్ద తోలు బెల్టూ, దేనిలో పెద్ద బల్లెం అవీ వున్నాయి కాణ్ణి చూసి నేను కెవ్వున కేకేశాను. కానీ, నోరు విడికే కానీ శబ్దం మాత్రం రాలేదు మాట్లాడదామన్నా మాట్లాడ లేకపోయాను అలాగే చాపకు కరచుకు వుండిపోయాను

వాడు తిన్నగా అక్కడపడుకున్న మంచం దగ్గరకి వెళ్ళాడు

గభాలున అమ్మ పక్కనపాలుతాగుతున్న చెల్లిచెయ్యిపుచ్చుకుని అమాంతంగా పైకెత్తేశాడు పెద్ద గుక్క పెట్టి ఏడ్చిందిచెల్లి! ఆ మహత్తరణంలోనే అమ్మకేదో పెద్ద కేకేసింది!

ఇంక నేనేం చెప్పలేకుండా వున్నాను.

ఆ దృశ్యం కలుచుకున్నా, చెబుదామనుకున్నా కాళ్ళలో దిమ్మెక్కిపోయి ... నాకు మైకం వచ్చేస్తోంది!....

వాడు ఆ పళంగా చెల్లిని కిందపడేసి బల్లాన్ని, గుండెల్లో దిగబేశాడు

అంతకు ముందే నన్ను అమ్మ పొరిపోమని సైగ ఆ దృశ్యం చూసి కలవరపడా జారిపోయాడి! కిందపడిపోతున్న అమ్మను ఎత్తుకొని భుజాన్న వేసుకొని వెళ్లిపోయాడు ఆ దుర్మార్గుడు! వాడు కెళుతున్న ప్రదేశం నేను పోలిక పట్టేశా

వాడెవడో కాదు.... ముంతాజ్ తండ్రి అయిన కాసిం!

'అమ్మా, అమ్మా!!!' అని గోల పెట్టి ఏడ్చేను. ఇంకెక్కడి అమ్మ? అమ్మను ఆ దుర్మార్గుడు తీసుకు పోయాడు.

బజటుకు వచ్చాను. బజటుకొచ్చాక మంతా ఎర్రగావుంది ఆకాశమేకాదు ఊరే ఎర్రగావుంది దూరంగా ఇళ్ళన్నీ భగభగ మండిపోతున్నాయి పెదురు కరలు కాలి రంధ్రాలు పేలుతున్నాయి! భోరున జనం పెడుచున్న గోల!

ఇంతలో 'కేణూ ... కేణూ .. " అంటూ ఎవరో పిలిచారు.

ఎవరా అని చూస్తేకదా .. ముంతాజ్!.

ముంతాజ్ పరుగెత్తుకువచ్చి, నన్ను కట్టిగా కౌగలించుకొని ... భోరున ఏడ్చేసింది

ముంతాజ్ ఏడుపు చూసేటకి.... నాకు బాధ మరింత ఎక్కువయిపోయి ఏడుపు తగ్గిపోయింది

'ఏడవకు ముంతాజ్ ... ఏడవకు!...' అన్నాను.

'మా అమ్మలేదు కేణూ.... మా అమ్మలేదు నన్ను వదిలేసి.. వాళ్లమ్మ దగ్గరకు వెళ్ళిపోయింది!.... అంటూ ఏడ్చింది ముంతాజ్

పిచ్చి పిల్ల! కేకపోతే, ఆ నవతి తల్లి వాళ్లింటికి తీసుకు వెళ్తుందా?

'నీకే కాదు నాక్కూడా అమ్మా చెల్లీ లేదు ముంతాజ్ .. నాక్కూడా లేదు!!. , అన్నాను నేను.

అమ్మనూ, చెల్లినీ తలుచుకునే సరికి నాకు ఏడుపు ఆగలేదు

ముంతాజ్ ను కౌగలించుకుని బలబలా ఏడ్చాను!

అంతలో గుర్రాలు పరిగెడుతున్న ధ్వని మా వైపే రాసాగింది

'రాముంతాజ్ .కునం యిక్కడ వుంటే మరల్సి కూడా ఆదుర్మార్గులు చంపేస్తారు! .' అంటూ ముంతాజ్ ను తీసుకుని .. ఆ చీకట్లోకి పరిగెత్తాను

(సశేషం)

నేటి ప్రపంచం

(కె. వి. తేజేశ్వరరావు)

కలపర్చిన ప్రభుత్వం ఏర్పడినారే సక్రమంగా మనగలిగిన ఉదాహరణ ఒక్కటికూడాలేదు ఇదే సత్యాన్ని కిరకీమ్ — ప్రభుత్వం కూడా నిరూపిస్తోంది. దేనికీ నా ఒప్పందాలకు విరుద్ధంగా దక్షిణ వియత్నాంకు అమెరికా సైనిక స్థావరంగా మార్చడానికి అంగీకరించడం అంత కన్నా ఘోరమైన విషయం.

యమగుచీ ఆత్మహత్య

ఇటీవల జపాన్‌లో సోషలిస్టు పార్టీ నాయకుడు అసానుమూమ హత్యచేసి అరెస్టయిన ఫాసిస్టు అనుకూల వర్గాలకు చెందిన 17 ఏండ్ల యువకుడు యమగుచీ ఆత్మహత్య చేసుకున్నాడని పత్రికల్లో వార్త పడింది అయితే ఇతడు (యమగుచీ) పోలీసుల కస్టడీలో వుండగానే ఆత్మహత్య చేసుకోవడం అందరికీ ఆశ్చర్యం కల్గిస్తోంది యమగుచీ, విచారణ సందర్భంలో రహస్యాన్నంతటినీ బయటపెడతాడన్న భయంతో పాలక వర్గాల ఫాసిస్టు పోకడలకల "దేశభక్తి" పార్టీకి అతడిని అలా ఆత్మహత్య చేసుకోమని ఆజ్ఞనిచ్చి వుండొచ్చునని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

ఇటువంటి అనుమానానికి అనేక కారణాలు కూడా కనిపిస్తున్నాయి. శాంతిస్థాపనకోసం, అమెరికా-జపాన్ సైనిక ఒప్పందానికి వ్యతిరేకంగా పోరాటం సాగించినందుకే ఫాసిస్టు శక్తులు సోషలిస్టు పార్టీ నాయకుడు అసానుమా హత్యకు తలపడ్డాయి అసానుమా హత్యతోనే వారు సంతృప్తి పడదలచుకోలేదు పోలీసులు కేసిన ప్రశ్నకు హంతకుడు యమగుచీ ఏమాధానమిస్తూ, జపాన్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు సాజా నోసాకా, ఉపాధ్యక్షులు సంఘ అధ్యక్షులు హోబయాషీ కమితర ప్రముఖులనుకూడా హత్య చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెప్పాడు అయితే మరి ఈ చర్యలకు ప్రభుత్వ మద్దతు వుందా అంటే "తప్పకుండా" అని సమాధానం చెప్పాల్సి వుంటుంది ఏమంటే యాజీ కిషి ప్రభుత్వం ఈ ఫాసిస్టు శక్తుల్ని పెంచి పోషించి దేశద్రోహానికి పాల్పడిన కారణాలున్నాయి

జపాన్‌లో ఇటువంటి ఫాసిస్టుశక్తులు అయిదు వేలున్నాయని, వాటి సభ్యత్వం లక్షమందైనా వుంటాని "షిఏపా" అనే పత్రిక పేర్కొంటుంది. ఈ సంస్థల్లో ఒకటైన "గ్రాండర్ జపాన్ సోసైటీ యూనిటీ పార్టీ"యే హంతకుడు యమగుచీని తయారు చేసింది! ఇతడి తండ్రి పైన పేర్కొనబడిన కర్నల్ తనయుడ ఒక పైన సమాచార పత్రికకు సంపాదకుడుగా పనిచేశాడట యమగుచీ ఇంతకుముందు తొమ్మిదిసార్లు అరెస్టు అయినట్లు టోకియోపోలీసులు ప్రకటించారు అయితే త్రికళా ఉచితంగానే వదలేశారా! అంతేగాదు 1958 లో ప్రధాని కిషి "యూత్ లీగ్" అనే ఫాసిస్టు సంస్థకు 10 లక్షల "ఎన్" (జపాన్ కాణ్ణి) లంచమిచ్చారు అయిచ్చారు అలాగే 1958 అక్టోబరు నెలలో కిషి ప్రభుత్వంవారు రోషోట్టు "ఎన్స్" లను ఫాసిస్టు సంస్థలకు అందజేసినట్లు తెలుస్తోంది.

వీటన్నింటినిబట్టి జపాన్ పాలక వర్గపార్టీకీ, అసానుమా హత్యకూ ప్రత్యక్ష సంబంధమూ, బాధ్యతా వున్నదనే స్పష్టమవుతుంది అయితే యమగుచీ పైగాని, ఫాసిస్టు సంస్థలపైగాని జపాన్ ప్రభుత్వం తీసుకోవలసిన తీసుకోకుండా అని మానాన అరెస్టు వదలేసింది.

— ప్రసాద్.

నవంబరు, 17